GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా


సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : శనివారం- జనవరి 27-2024 పేజీలు : 2



## గణతంత్ర వేడుక ల్లో సియం రేవంత్

**టి మీడియా, జనవరి 26, హైదరాబాద్ :**
గణతంత్రదినోత్సవం సందర్భంగా నాంపల్లి పబ్లిక్ గార్డెన్ లో జాతీయ జెండాను ఆవిష్కరించిన గవర్నర్ శ్రీమతి తమిళిసై సౌందరరాజన్. హాజరైన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, అధికారులు తదితరులు.



# అంబరాన్నంటిన
# గణతంత్ర దినోత్సవ వేడుకలు

- ఢిల్లీలో 13వేల మంది అతిథులు
- అమరజవాన్లకు ప్రధాని మోదీ నివాళులు
- రాష్ట్రపతి వెంట ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రా
- నివాసంలో జాతీయ జెండాను ఎగరేసిన సీఎం రేవంత్.

**దేశం మొత్తం గణతంత్ర దినోత్సవ శోభతో కళకళ లాడింధి రాజధాని ఢిల్లీతోపాటు ప్రధాన నగరాలన్నీ విద్యుత్ కాంతుల్లో వెలిగి,మువ్వన్నెల జెండా ముచ్చటపడేలా... ఎర్రకోట గర్వించేలా... గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి**

**టీ మీడియా, జనవరి 26, ఢిల్లీ:**
ఢిల్లీలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ ముఖ్యఅతిథిగా హాజరవ్వగా కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ముర్ము, మాక్రాన్‌కు ప్రధాని మోదీ స్వాగతం పలికారు. కర్తవ్యపథ్‌లో భారతీయ కళాబృందాలు పరేడ్‌ను ప్రారంభించగా.. 25 శకటాల ప్రదర్శన నిర్వహించాయి. అత్యాధునిక మిలటరీ టెక్నాలజీని ప్రదర్శించింది భారత్. పరేడ్‌లో ఫ్రాన్స్ సైనిక బలగాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 20 భీష్మ యుద్ధట్యాంకులు, అధునాతన నాగ్ మిసైల్ సిస్టమ్, పినాక మల్టీ బ్యారెల్ సిస్టమ్ కలర్‌ఫుల్‌గా నిలిచింది. అడ్వాన్స్‌డ్ రేడియో ఫ్రీక్వెన్సీ సిస్టమ్ ప్రదర్శించగా.. భారత సైనిక శక్తిని మాక్రాన్‌కు వివరించారు ప్రధాని మోదీ.

### అందరి దృష్టిని ఆకట్టుకున్న ఆంధ్రప్రదేశ్ శకటం

దేశ రాజధాని ఢిల్లిలోని కర్తవ్యపథ్‌లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ రిపబ్లిక్ పరేడ్‌లో ఆంధ్రప్రదేశ్ శకటం అందరినీ దృష్టిని ఆకర్షించింది..విద్యారంగంలో చేపట్టిన సంస్కరణలకు అద్దం పట్టేలా ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ ఈ శకటాన్ని సిద్ధం చేసింది..శకటంపై ప్రధానంగా తరగతి గదుల్లో డిజిటల్ క్లాస్‌బోర్డులు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లను విద్యార్థులు వినియోగించే తీరును బొమ్మలుగా రూపొందించారు..ఇక్కడ చదివిన పిల్లలు డాక్టర్లు, లాయర్లు, ఇంజినీర్లుగా మారినట్లు చూపించారు..ఈ ఇతివృత్తంపై 55 సెకెన్ల థీమ్‌సాంగ్‌ను రూపొందించగా..శకటం అతిథుల ముందు సాగేటప్పుడు ఈ పాట ప్లే అయ్యింది.

వేడుకల్లో వైఎస్ షర్మిల..

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పీసీసీ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల..రాష్ట్రంలో కొందరు నియంతల్లా మారి రాజ్యాంగాన్ని కాల రాస్తున్నారంటూ విమర్శలు చేశారు వైఎస్ షర్మిల..ప్రాంతీయ పార్టీలు నియంతల్లా మారి బడుగు బలహీన వర్గాలను ఇతరులతో సమానంగా చూడటం లేదన్నారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏపీకి స్పెషల్ స్టేటస్ ఇవ్వని పార్టీలకు మద్దతు ఇవ్వమని ప్రజలు ప్రమాణం చేయాలని షర్మిల కోరారు.

### చిరంజీవి బ్లడ్‌బ్యాంక్‌లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని చిరంజీవి బ్లడ్‌బ్యాంక్‌లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సినీనటుడు చిరంజీవి జాతీయజెండాను ఎగురవేశారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలు తనకు ఎంతో ప్రత్యేకమైనవన్నారు మెగాస్టార్ చిరంజీవి. 40 ఏళ్ల చరిత్రలో కళామతల్లికి చేసిన సేవను గుర్తించిన కేంద్రం పద్మవిభూషణ్ ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

### జనసేన కార్యాలయంలో రిపబ్లిక్ డే వేడుకలు..

విజయవాడలోని జనసేన కార్యాలయంలో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు పవన్‌కల్యాణ్.

### ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలోవేడుకలు

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి..అసెంబ్లీ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ఆంధ్రప్రదేశ్ స్పీకర్ తమ్మినేని సీతారాం..ఆపై గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు..అటు శాసనమండలి ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు మండలి చైర్మన్ మోషేన్ రాజు..గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు.. అటు ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్‌లో జాతీయ జెండా ఆవిష్కరించారు సీఎస్ జవహర్‌రెడ్డి..

### లోక్ సభలో గణతంత్ర వేడుకలు

భారత పార్లమెంట్ ఆవరణలో 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయ్. స్పీకర్ ఓం బిర్లా... జాతీయ జెండాను ఆవిష్కరించి... పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం, అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులకు ప్రశంసా పత్రాలు అందించారు.

### పబ్లిక్ గార్డెన్‌లో జాతీయ జెండా ఎగురవేసిన తమిళిసై..

గత ప్రభుత్వ అసమర్థ విధానాలతో ఆర్థికస్థితి దిగజారింది, తెలంగాణ ఉద్యమంలో కీలకంగా నిలిచిన యువతకు గత ప్రభుత్వం అన్యాయం చేసిందని విమర్శించారు. ఉద్యోగాల విషయంలో యువతకు ఎలాంటి అనుమానాలు అవసరం లేదు, %యూాాజ%ని ప్రక్షాళన చేస్తున్నామని స్పష్టం చేశారు. సామాన్యుడికి గత ప్రభుత్వం అందుబాటులో లేదన్న గవర్నర్.. ప్రజల స్వేచ్ఛకు, హక్కులకు మా ప్రభుత్వం తొలి ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ప్రభుత్వానికి ఉండాల్సిన లక్షణాలు ధైర్యం, వివేకం, ఉత్సాహం అంటూ కామెంట్ చేశారు తమిళిసై. గణతంత్ర వేడుకల్లో భాగంగా హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్‌లో జాతీయ జెండా ఎగురవేసిన తమిళిసై.. ఈ వ్యాఖ్యలు చేశారు.

### పరేడ్‌కు ఓ ప్రత్యేకత..

గణతంత్ర దినోత్సవ పరేడ్‌కు ఓ ప్రత్యేకత ఉంటుంది. ఢిల్లీ కర్తవ్యపథ్‌లో జరిగే పరేడ్‌ను చూసేందుకు రెండు కళ్లూ సరిపోవు. భారత త్రివిధ దళాలు చేసే కవాతు, అద్భుత యుద్ధ విన్యాసాలు... రోమాలు నిక్కబొడుచుకునేలా ఉంటాయ్!. అయితే, ఈసారి పరేడ్‌లో నారీశక్తి ప్రత్యేక ఆకర్షణగా నిలవబోతోంది. త్రివిధ దళాల్లోని మహిళా శక్తి... చేయబోయే కవాతు, యుద్ధ విన్యాసాలు ఆకట్టుకోనున్నాయ్. 144మంది మహిళా బృందం ఒకేసారి మార్చ్ ఫాస్ట్ చేయనుంది.

### ఏపీలో వేడుకలు ఇలా..

విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఏపీ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నిర్వహిస్తోంది. గణతంత్ర దిన వేడుకల్లో గవర్నర్ అబ్దుల్ నజీర్ జెండా వందనం చేస్తారు. ముఖ్యమంత్రి జగన్ కూడా ఈ వేడుకల్లో పాల్గొంటారు. మళ్లీ సాయంత్రం 4.15 గంటలకు రాజ్‌భవన్‌లో గవర్నర్ ఆథిద్యం ఇచ్చే హై టీ కార్యక్రమంలో సీఎం జగన్ పాల్గొననున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా సీఎం వైఎస్ జగన్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ గణతంత్ర దినోత్సవం నాడు మన రాజ్యాంగకర్తలను స్మరించుకుందామన్నారు. అలాగే.. రాజ్యాంగ కర్తల బాటలో నడిచి దేశ అభ్యున్నతికి కృషి చేద్దామన్నారు జగన్.

### గవర్నర్ తమిళిసై కీలక వ్యాఖ్యలు

గణతంత్ర వేడుకల్లో కీలక వ్యాఖ్యలు చేశారు తెలంగాణ గవర్నర్ తమిళిసై. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా నడిచిన.. పదేళ్ల నియంతృత్వ పాలనను ప్రజలు గద్దెదింపారన్నారు తమిళిసై. ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రజాప్రభుత్వం ప్రయత్నిస్తోందన్న ఆమె.. వందరోజుల్లో అన్నిగ్యారంటీలను అమలు చేస్తామన్నారు.

### పబ్లిక్ గార్డెన్స్‌లో

పబ్లిక్ గార్డెన్స్‌లో రిపబ్లిక్ డే వేడుకలకు హాజరు కావడానికి ముందు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌కు వెళ్లారు. అక్కడ అమరవీరుల స్థూపాన్ని సందర్శించారు. అమరవీరులకు నివాళి అర్పించారు.

### తెలంగాణలో రిపబ్లిక్ డే వేడుకలు ఇలా..


హైదరాబాద్‌లోని పబ్లిక్ గార్డెన్స్‌లో తెలంగాణ ప్రభుత్వం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహిస్తోంది..గణతంత్ర వేడుకల్లో గవర్నర్ తమిళిసై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఈ వేడుకల్లో పాల్గొంటారు..రిపబ్లిక్ వేడుకల కోసం పబ్లిక్ గార్డెన్ ను అధికారులు సిద్ధం చేశారు..సీఎంతో పాటు మంత్రులు %శూూ% అధికారులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు..గవర్నర్ తమిళి సై జెండా ఆవిష్కరణ చేసిన తర్వాత రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు..పోలీసుల కవాతు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.

### నివాసంలో జాతీయ జెండాను ఎగరేసిన సీఎం రేవంత్..

తెలంగాణ సీఎం రేవంత్ నివాసంలో రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి జాతీయ జెండాను ఎగరేశారు. రిపబ్లిక్ డే సందర్భంగా పంజాబ్‌లోని వాఘా సరిహద్దుల్లో దేశం మీసం మెలేసింది. తమ శక్తిని చూడండంటూ భారత సైనికులు రోషం, పౌరుషం చూపించారు. పందెం పుంజుల్లా కవాతు చేశారు. సైనికులు చేసిన విన్యాసాలు శివ తాండవాన్ని తలపించాయ్. భారత సైనికుల శక్తిని కళ్లకు కట్టాయి. ప్రతిరోజు వాఘాలో బీటింగ్ రిట్రీట్ కార్యక్రమం జరుగుతుంది. కానీ గణతంత్ర దినోత్సవం రోజు జరిగే వేడుకలు మాత్రం చాలాచాలా స్పెషల్. ఇక్కడ జరిగే బీటింగ్ రిట్రీట్ కార్యక్రమం చూడడానికి నిజంగా రెండు కళ్లు సరిపోవు. రెండు దేశాల సైనికులు ఎదురుపడి పరస్పరం సెల్యూట్ చేసుకోవడం చూస్తుంటే రోమాలు నిక్కబొడుచుకుంటాయి

# త్వరలోనే నేనూ ప్రజల్లోకి వస్తా

- రాష్ట్రం కోసం పని చేసేది బీఆర్ఎస్ మాత్రమే
- బీఆర్ఎస్ గళం బలంగా పార్లమెంట్‌లో వినిపించాల
- పార్లమెంటరీ పార్టీ సమావేశంలో కేసీఆర్ దిశానిర్దేశం



**టీ మీడియా, జనవరి 26,ఎర్రవెల్లి :**త్వరలోనే ప్రజల్లోకి వస్తానని భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారు. కేసీఆర్ అధ్యక్షతన ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ నెల 31 నుంచి పార్లమెంట్ సమావేశాలు జరుగనున్న విషయం తెలిసిందే. ఫిబ్రవరి ఒకటిన కేంద్రం పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నది. ఈ సందర్భంగా కేసీఆర్ బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. భేటీకి రాజ్యసభ, లోక్‌సభ ఎంపీలతో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరయ్యారు.

సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఎంపీలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆశలు బీఆర్ఎస్ ఎంపీలపైనే ఉందన్నారు. అధికారంలో లేకపోయినా రాష్ట్రం కోసం పని చేసేది బీఆర్ఎస్ మాత్రమేనన్నారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్ గళం బలంగా వినిపించాలని సూచించారు. రాష్ట్ర హక్కులు, ప్రయోజనాల కోసం పోరాడాలన్నారు. విభజనచట్టం ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన వాటిపై ప్రశ్నించాలన్నారు. కృష్ణాబోర్డుకు ప్రాజెక్టులు అప్పగిస్తే తెలంగాణకు నష్టం జరుగుతుందన్నారు. ఆపరేషన్ మ్యానువల్, ప్రోటోకాల్ లేకుండా ప్రాజెక్టులు ఎలా తీసుకుంటారన్నారు. బీఆర్ఎస్ క్షేత్రస్థాయిలో బలంగా ఉందని, ఎవరితోనూ సంబంధం లేకుండా గట్టిగా పోరాడుదాం అని పిలుపునిచ్చారు. త్వరలోనే తాను సైతం ప్రజల్లోకి వస్తానని చెప్పారు. సమావేశం అనంతరం రాజ్యసభలో బీఆర్ఎస్ నేత కే కేశవరావు మాట్లాడుతూ.. విభజనచట్టంలోని హామీలపై పార్లమెంట్‌లో మాట్లాడుతామన్నారు. కృష్ణాబోర్డు ప్రాజెక్టుల అప్పగింత అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తుతామన్నారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావిస్తామన్నారు. తెలంగాణ గళం, బలం, దళం బీఆర్ఎస్సేనని ఎంపీ రంజిత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రం కోసం ఏం చేయాలో కేసీఆర్ దిశానిర్దేశం చేశారన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కుప్పకూలిన తెలంగాణ మాజీ హోమ్ మంత్రి

**టీ మీడియా, జనవరి 26, హైదరాబాద్ :**గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ హోంమంత్రి మహమూద్ అలీ అస్వస్థతకు గురైయ్యారు. ఆయన స్పృహ తప్పి కిందపడిపోయారు. వెంటనే ఆయన్ను ఆస్పత్రికి తరలించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ భవన్‌లో శుక్రవారం వేడుకలను నిర్వహించారు. భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహమూద్ అలీ స్పృహ తప్పి పడిపోయారు. వెంటనే పక్కన ఉన్నవారు, సిబ్బంది ఆయనకు ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం ఆస్పత్రికి తరలించారు.. ప్రస్తుతం మాజీ మంత్రి మహమూద్ అలీ ఆరోగ్యం నిలకడగానే ఉందని అనుచరులు మీడియాకు తెలియజేసారు.




## అంగన్వాడీల విజయోత్సవ వేడుకలు

**టీ మీడియా, జనవరి 26, మహానంది:** రాష్ట్ర ప్రభుత్వం యూనియన్ ఒక ఒప్పందానికి రావడంతో అంగన్వాడీలు కార్యకర్తలు మహానందిలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం పోరాట విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. సిఐటియు యూనియన్ నాయకురాలు నిర్మల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం యూనియన్ నాయకురాలను మహానంది మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమ్మెకు సంఘీభావం ప్రకటించిన సంఘాలకు వివిధ రాజకీయపార్టీలకు, మీడియా, ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వం జీతాలు పెంచడానికి అంగీకరించి, అంగన్‌వాడీ సంఘాలతో ఒప్పందం చేయడం హర్షణీయమన్నారు. తమ సమస్యల మీద 43 రోజుల సమ్మె చేసి ప్రభుత్వం జరిపిన చర్చలతో సమ్మెను విరమించడం జరిగిందనీ, దీనితో వారు విజయోత్సవం జరుపుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సావిత్రి, జ్యోతి ఉషారాణి, నారాయణమ్మ, గౌరీ,చండీ దేవి, మహేశ్వరి, పుష్పకళ,లక్ష్మి, ఖైరున్ , కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా..
## వివిధ శాఖల ద్వారా సేవలు

**గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించి సందేశాన్నిచ్చిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**టీ మీడియా, జనవరి 26, పెద్దపల్లి :** ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా జిల్లా ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొని పోలీసు గౌరవం వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తన సందేశం ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం సాధించిన తర్వాత రాజ్యాంగాన్ని రచించుకొని ప్రజాస్వామ్య దేశంగా ఆవిర్భవించామని, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు, సింగరేణి కార్మికుల ఎన్నికలను జిల్లాలో ప్రశాంత వాతావరణం లో విజయవంతంగా నిర్వహించుకున్నా మని కలెక్టర్ తెలిపారు. మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, చేయూత, గృహ జ్యోతి పథకాల అమలుకు దరఖాస్తులు స్వీకరించేందుకు ప్రత్యేకంగా డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు పకడ్బందీగా జిల్లాలో నిర్వహించి 2.4 లక్షల దరఖాస్తులను స్వీకరించి, దరఖాస్తులన్నిటిని ఆన్ లైన్ లో నమోదు చేయడం జరిగిందని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం త్వరలో గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని కలెక్టర్ అన్నారు. ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, సమీకృత జిల్లా కలెక్టరేట్ తో పాటు డివిజన్, కార్పొరేషన్ వారీగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి, సదరు దరఖాస్తులను పరిష్కరిస్తున్నామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి డాక్టర్ డి. హేమంత్ కుమార్, డిసిపి ఎం.చేతన, అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, శ్యామ్ ప్రసాద్ లాల్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి సి.హెచ్. మధుమోహన్, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి హనుమా నాయక్, ఏసిపిలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీస్, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**టీ మీడియా, జనవరి 26, పెద్దపల్లి :** పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా విభాగ్ కన్వీనర్ అజయ్ పాల్గొని మాట్లాడుతూ.. అందరికీ 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. తెలియజేస్తూ స్వరాజ్యం నుండి సురాజ్యం దాకా ఏడున్నర దశాబ్దాల ప్రస్థానంలో ఎన్ని ఆటుపోట్లు సంభవించినా తడబడుకుంటూనైనా నిలబడ్డాం. కానీ, సార్వభౌమాధికారాన్ని మన పక్క దేశాల్లో లాగా తాకట్టు పెట్టి తలవంచలేము. ఆర్టికల్ 370 దారుణాలను, ఎమర్జెన్సీ చీకట్లను, సంతుష్టీకరణ రాజకీయాలను అనుభవించినా. రాజ్యాంగ స్ఫూర్తితో ప్రేరణ పొందిన ప్రజా చైతన్యంతో ప్రజాస్వామ్యయుతంగా గెలుపొంది గణతంత్రాన్ని నిలబెట్టుకున్నాం. ప్రపంచంలో రోజు రోజుకు పెరుగుతున్న నియంతృత్వ ధోరణి,సామ్రాజ్యవాదం, విస్తరణవాదం,మత చాందాసవాదాలతో చిన్నాభిన్నమైన దేశాలు తమ ఉనికిని కోల్పోతూ.. నిర్వీర్యమవుతున్న నేటి కాలంలో మూడో ప్రపంచ దేశంగా కన్ను తెరిచిన నాటి నుండి మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ గా అవతరించబోతున్న మన జనస్వామ్య "భారత్" విజయం వెనక ఉంది రాజ్యాంగ కర్తల దిశా నిర్దేశమే. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్,స్టేట్ సోషల్ మీడియా కో కన్వీనర్ శ్రీపాతి సాయి తేజ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యతీరాజు అజయ్ జోనల్ ఇంచార్జ్ లు అరవింద్, రాకేష్ నాయకులు శ్రీదత్తా, గణేష్, విష్ణువర్ధన్, అఖిల్ బన్నీ, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**టీ మీడియా, జనవరి 26, మహానంది:** 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మహానంది గ్రామంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ జనార్దన్ శెట్టి,సిబ్బంది పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ జనార్దన్ శెట్టి మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల ఫలితంగా బ్రిటీష్ వారి పాలన నుండి భారతదేశానికి విముక్తి లభించిందని, ఆ మహానుభావులను ప్రతీ ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మహానంది దేవస్థానంలో ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి, ట్రస్టు బోర్డు ఛైర్మన్ కొమ్మా మహేశ్వర్ రెడ్డి, మహానంది పోలీస్ స్టేషన్లో ఎస్ఐ నాగేంద్రప్రసాద్, ఎంపీడీవో కార్యాలయంలో శివ నాగజ్యోతి, మండల విద్యుత్ శాఖ కేంద్రంలో ఏఈ ప్రభాకర్ రెడ్డి, గాజులపల్లె గ్రామంలోని సచివాలయం 1 వద్ద, వైసిపి నాయకులు కొండా మధుసూదన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్, గాజులపల్లె సచివాలయం 2 వద్ద, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేసి జాతీయ వందనం చేశారు. ముందుగా మహాత్మాగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, వారు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. అలాగే మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేశారు.



## ఓదెల మల్లన్న ను దర్శించుకున్న కొప్పుల, దాసరి

**టి మీడియా, జనవరి 26, ఓదెల :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలోని మల్లిఖార్జున స్వామి ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు,ఆలయ ఈ.ఓ, ఆలయ ఛైర్మెన్, డైరెక్టర్లు వారిఇరువురికి స్వామి ప్రతిమను బహూకరించి ప్రసాదాన్ని అందించారు. అనంతరం ఎల్లమ్మ తల్లీ, శివాలయం, రామాలయం లను సందర్శించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు,ఈ కార్యక్రమంలో ఎంపీపీ లు, జడ్పీటీసీ, ఓదెల సర్పంచ్, ఉప సర్పంచ్,గ్రామ నాయకులు, మండల సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, గ్రామ శాఖ అధ్యక్షులు, ఉప సర్పంచ్ లు, రైతు సమితి మండల, గ్రామ కో ఆర్డినేటర్ లు, ఆలయ సిబ్బంది ,బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అవార్డు గ్రహీతకు అభినందనలు

**టీ మీడియా, జనవరి 26, మహానంది:** మహానంది మండలంలో ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న ఈ సి రామేశ్వర రెడ్డి కి పలువురు అభినందనలు తెలిపారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్,జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి ల చేతుల మీద ఉత్తమ అవార్డును అందుకున్నారు. మహానంది మండలంలో ఉపాధి హామీ పథకంలో మంచి పలితాలు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్బంగా ఉత్తమ అవార్డు అందుకున్నందుకు ఎంపిడిఓ శివనాగ జ్యోతి, ఉపాధి హామీ పథకం ఏపీఓ మనోహర్, కార్యాలయ సిబ్బంది అభినందించారు.



## క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

**- చేసిన పిలుమల్ల గట్టయ్య**

**టీ మీడియా, జనవరి 26, రామకృష్ణాపూర్ :** క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ రాజీవ్ చౌక్ లో శుక్రవారం క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా పిలుమల్ల గట్టయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత భీమ్ రావ్ రామ్ జీ అంబేద్కర్ ఆశయాల గురించి గుర్తు చేశారు. స్వాతంత్రం గురించి పోరాడిన నాయకులను గుర్తు చేస్తూ రాజ్యాంగాన్ని నిర్మించుకొని 75 సంవత్సరాలు అయిన సందర్భంగా జెండాను ఆవిష్కరించుకోవడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కల్వల శంకర్, స్వామి, కనుకట్ల సుభాష్,గంగారపు గౌతమ్ కుమార్, ఆరెల్లి గోపికృష్ణ, గట్టయ్య, అమర్నాథ్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, గంగన్న యాదవ్, దండు సదానందం, డాక్టర్ స్వామి, మోరే రవీందర్, ప్రవీణ్, శ్రీనాథ్ లు పాల్గొన్నారు.



## ఘనంగా స్వామి అమ్మవార్ల పల్లకి సేవ

**టీ మీడియా, జనవరి 26, మహానంది:** మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ గంగా, కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామివార్లకు భక్తిశ్రద్ధలతో వైభవంగా పల్లకి సేవను ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నిర్వహించారు. ముందుగా స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో కొలువుదీర్చి ఆలయ వేద పండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో మేళతాళాలతో పల్లకి సేవ నిర్వహించారు. ఈ పల్లకి ఉత్సవ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

**టి మీడియా, జనవరి 26, ఓదెల :** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం పోత్కపల్లి లోని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఇరుకుల్ల వీరేశం జాతీయ జెండాను ఆవిష్కరించారు. నిత్యం ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలుపుతూ ముందు సాగుతున్న జర్నలిస్టులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగ విలువలను కాపాడుతూ మన కలం ఉందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో, పాత్రికేయులు, కొమురన్న, దేవేందర్ రెడ్డి, శంకర్, సుదర్శన్, కుమార్, వెంకటేష్, తిరుపతి, ప్రశాంత్, షబ్బీర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమనాయకునికి ఎమ్మెల్సీ ఇవ్వడం పట్ల హర్షం

**- కృతజ్ఞతలు తెలిపిన ఉద్యమకారులు**

**టి మీడియా, జనవరి 26, ఓదెల :** పెద్దపెల్లి పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ అధ్యక్షతన ఉద్యమ రథసారథి ప్రొఫెసర్ కోదండరాం కి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో క్యాబినెట్ హోదాలో మినిస్టర్ పదవిని కూడా ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరపున విజ్ఞప్తి చేశారు. ఉద్యమంలో ఎన్నో కష్టనష్టాలు ఓర్చుకుని తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో త్యాగాలు చేసిన ప్రొఫెసర్ కోదండరామ్ కి ఈ పదవి దక్కడం హర్షనీయనియమాన్ని అన్నారు,తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ బత్తుల శంకర్, పెద్దపెల్లి మహిళా అధ్యక్షురాలు దెబ్బట చంద్రకళ, ఉద్యమ నాయకులు ఈర్ల సురేందర్ , రవీందర్, మంద భాస్కర్ , రచయిత బుర్ర గద్ద రవి గౌడ్, కన్నూరి ఆంజనేయులు, తూముల నంబరావు, సాతాని రాజేశం, కాల్వ గట్టయ్య, మారం మల్లేశం, కల్వల అంజయ్య, ఘనవేలి రాజేశ్వరి సంటి నరసమ్మ కొంద్ర లక్ష్మి ఆలేటి ఎల్లమ్మ బొంపల్లి శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమనాయకునికి ఎమ్మెల్సీ ఇవ్వడం పట్ల హర్షం

**- తెలంగాణ ఉద్యమకారులు**

**టీ మీడియా, జనవరి 26, పెద్దపల్లి బ్యూరో :** పెద్దపెల్లి పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ అధ్యక్షతన ఉద్యమ రథసారథి ప్రొఫెసర్ కోదండరాం కి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో క్యాబినెట్ హోదాలో మినిస్టర్ పదవిని కూడా ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరపున విజ్ఞప్తి చేశారు.

ఉద్యమంలో ఎన్నో కష్టనష్టాలు ఓర్చుకుని తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో త్యాగాలు చేసిన ప్రొఫెసర్ కోదండరామ్ కి ఈ పదవి దక్కడం హర్షనీయనియ అని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ బత్తుల శంకర్ , పెద్దపెల్లి మహిళా అధ్యక్షురాలు దెబ్బట చంద్రకళ , ఉద్యమ నాయకులు ఈర్ల సురేందర్, రవీందర్, మంద భాస్కర్, రచయిత బుర్ర గద్ద రవి గౌడ్ , కన్నూరి ఆంజనేయులు, తూముల నంబరావు, సాతాని రాజేశం, కాల్వ గట్టయ్య, మారం మల్లేశం, కల్వల అంజయ్య , ఘనవేలి రాజేశ్వరి సంటి నరసమ్మ కొంద్ర లక్ష్మి ఆలేటి ఎల్లమ్మ బొంపల్లి శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే

**- చింతకుంట విజయరమణ రావు**

**టీ మీడియా, జనవరి 26, పెద్దపల్లి బ్యూరో :** 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో, పెద్దపల్లి రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్లో, పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (గాంధీ విగ్రహం వద్ద), మసీదు చౌరస్తా, ఆటో అసోసియేషన్, లారీ అసోసియేషన్, చీకురాయి చౌరస్తా, రైల్వే హమాలీ సంఘం మరియు శ్రీరామ్ నగర్, అయ్యప్ప దేవాలయం చౌరస్తా మరియు పెద్దపల్లి పట్టణంలోని పలు ప్రాంతాల వద్ద జాతీయ జెండా అవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని జెండా అవిష్కరణతో పాటు గౌరవ వందనం చేసి పెద్దపల్లి మార్కెట్ సిబ్బందికి దుస్తులు పంపిణీ చేసిన పెద్దపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ , అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అరుణ శ్రీ ఆర్డీవో మధు మోహన్ పెద్దపల్లి డీసిపి చేతన్ పోలీస్ యంత్రాంగం, తహశీల్దార్లు, కలెక్టరేట్ సిబ్బంది, వ్యవసాయ మార్కెట్ అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్య బాధితునికి ఆర్థిక సహాయం

**టీ మీడియా, జనవరి 26, పెద్దపల్లి :** పెద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని, 12వ డివిజన్ విటల్ నగర్ కి చెందిన ఎండి రహీం కు శుక్రవారం వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో కోర్టు కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న బండి మల్లేష్ సంతోష దంపతుల సహకారంతో 25 కేజీల బియ్యం. ఇంటి నిత్యవసర సరుకులు, పండ్లలను చిన్నారి సహస్ర చేతుల మీదిగా అందించడం జరిగిందని అనంతరం వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్ మాట్లాడుతూ.. ఎండి రహీం గత 3 సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేపించుకునే పరిస్థితి లేక వైద్య ఖర్చులకోసం, కుటుంబ పోషణ కోసం వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ను సంప్రదించి సహాయం కోరగా. రహీం అనారోగ్యం ఆర్థిక పరిస్థితి గురించి తెలియగానే బండి మల్లేష్ కుటుంబ సభ్యులు స్పందించి తమ వంతు సహాయంగా ఆర్థిక సహాయం అందించడం జరిగిందని. వారి కుటుంబ సభ్యులకు తమ సంస్థ ద్వారా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని సురభి శ్రీధర్ అన్నారు. రహీం కు నీటి బుగ్గలు, కడుపులో గడ్డలు ఉండడంతో అనారోగ్యానికి గురయ్యాడు అని. ఇద్దరు ఆడపిల్లలు చిన్నపిల్లు ఉన్నారు. ఎవరైనా దాతలు సహాయం అందించి రహీం కుటుంబాన్ని ఆదుకోవాలని. దాతలను సురభి శ్రీధర్ కోరారు. దాతలు ఎవరైనా ఉంటే 8977748838, 9949818900 నెంబర్లను సంప్రదించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నారి ఆయిత, సిహెచ్ రాజేష్, ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ సామాజిక సేవకుడు బాయ్ శ్రీనివాస్, మేషక్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఆటో యూనియన్ అధ్యక్షులుగా పిట్టల ప్రశాంత్ ఎన్నిక

**టి మీడియా, జనవరి 26, ఓదెల :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పొత్కపల్లి గ్రామంలో మారుతి ఆటో యూనియన్ సభ్యులందరూ కలిసి అధ్యక్షులుగా పిట్టల ప్రశాంత్ ముదిరాజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది,ఉపాధ్యక్షులు గా తిప్పారపు రమేష్, ప్రధాన కార్యదర్శిగా బొంగోని అనిల్, క్యాషియర్ గా ఆనం సతీష్, సంయుక్త కార్యదర్శి ఎండి యాకుబ్ పాషా, ప్రధాన కార్యదర్శి ఎం డి ఆసిఫ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా మారుతి ఆటో యూనియన్ అధ్యక్షులుగా ఎన్నికైన పిట్టల ప్రశాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ, మారుతి ఆటో యూనియన్ కుటుంబ సభ్యులంతా నాపై నమ్మకంతో రెండవసారి అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు పేరు పేరునా ఆటో యూనియన్ సోదరులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు,ఆటో సోదరులకు ఎప్పుడు ఏ ఆపద వచ్చినా వారి వెంటే ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని తెలిపారు ఈ కార్యక్రమం లో ఆటో యూనియన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మదరసా లో ఘనంగా గణతంత్ర్య దినోత్సవ వేడుకలు

**టీ మీడియా, జనవరి 26, మహానంది:** మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని మదర్సా ఏ హయాతుల్ ఇస్లాం ఆవరణలో శుక్రవారం ఘనంగా 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మదర్సా నిర్వాహకులు అబ్దుల్ మన్నన్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మదర్సాలోని విద్యార్థులకు స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది త్యాగాల ఫలితమే మనకు స్వతంత్రం సిద్ధించిందిన్నారు. వాళ్ళ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రషాదీ,కరీముల్ల,నౌమన్, సద్దాం హుస్సేన్,ఫిర్దోష్ ముస్లిం సోదరులు ఖాజాబాబా , షంషీర్, అల్లాహు, మదరసా విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



## గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే

**టీ మీడియా, జనవరి 26, పెద్దపల్లి :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యాలయంలో ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పాల్గొని జెండా వందనం చేసిన అనంతరం వ్యవసాయ మార్కెట్ సిబ్బందికి దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీవో మధు మోహన్, కార్యాలయ అధికారులు, సిబ్బంది, వ్యవసాయ మార్కెట్ అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.



## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**టీ మీడియా, జనవరి 26, పెద్దపల్లి :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ బండారి స్రవంతి శ్రీనివాస్ గౌడ్. అనంతరం ఎంపీడీవో రాజు జెండా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య, ఎంపీటీసీలు పందిల్ల లక్ష్మణ్, సరోజన రామిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు హబీబ్, ఎంపీఓ, సుదర్శన్, ఏపీమ్ రమేష్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

**- తెలిపిన డీసీపీ డాక్టర్ ఎం.చేతన**

**టీ మీడియా, జనవరి 26, పెద్దపల్లి :** 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని డీసీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ డాక్టర్ ఎం.చేతన పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఎగురవేసి జిల్లా ప్రజలకు ,పోలీసు అధికారులకు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరొ త్యాగ దనుల పలితమె నేడు దేశ ప్రజలంతా స్వేచ్ఛా వాయువులను అస్వాదిస్తూ 75 వ గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. సమాజంలో ఉన్నటువంటి సంఘవిద్రవ శక్తులను నేరస్తులను చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని నియత్రించినప్పుడే సమాజంలోని ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఉండగలుగుతారన్నారు.



## ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**టీ మీడియా, జనవరి 26, మహానంది:** 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని సచివాలయం 1 వద్ద సర్పంచ్ చంటి,వైసీపీ నాయకులు కొండా మధుసూదన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మమ్మద్ ఇర్ఫాన్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల ఫలితంగా బ్రిటీష్ వారి పాలన నుండి భారతదేశానికి విముక్తి లభించిందని, ఆ మహానుభావులను ప్రతీ ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చౌటుపల్లి నర్సింహులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, సచివాల సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మహానంది దేవస్థానంలో ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి, ట్రస్టు బోర్డు ఛైర్మన్ కొమ్మా మహేశ్వర్ రెడ్డి,మండల తహసీల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ జనార్దన్ శెట్టి, మహానంది పోలీస్ స్టేషన్లో ఎస్ఐ నాగేంద్రప్రసాద్, ఎంపీడీవో కార్యాలయంలో శివ నాగజ్యోతి, మండల విద్యుత్ శాఖ కేంద్రంలో ఏఈ ప్రభాకర్ రెడ్డి, గాజులపల్లె గ్రామంలోని సచివాలయం 2 వద్ద, త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేసి జాతీయ వందనం చేశారు. ముందుగా మహాత్మాగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, వారు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. అలాగే మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేశారు.





## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**టీ మీడియా, జనవరి 26, పెద్దపల్లి :** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజు అధ్వర్యంలో పూసలరోడ్ ఆటోస్టాండ్ శివాజీ చౌరస్తా వద్ద ఘనంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారతమాత చిత్రపటానికి పూలమాల వేసి జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించి భారత మాతకు జై అంటూ తమ దేశభక్తిని చాటుకున్నారు. అనంతరం స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు, బిజెపి సీనియర్ నాయకులు ఎగోలపు సదయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి వేగొలపు మల్లికార్జున్, చిట్టవెని సదయ్య, ఎల్ల మల్లేశం, ప్రధాన కార్యదర్శి గజభింకర్ పవన్, ఉపాధ్యక్షులు ఎనగందుల సతీష్, జిల్లా బీజేవైఎం కార్యదర్శి బుర్ర సతీష్ గౌడ్, బూసరపు సంపత్, కోశాధికారి కైరోతు నాగరాజు, కార్యదర్శి వల్స సాయి కిరణ్, పోచంపల్లి ఈశ్వర్, కీర్తిరాజు, వేముల శ్రీనివాస్, పూసల ఆటోస్టాండ్ యూనియన్,విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఓదెల మల్లన్న ను దర్శించుకున్న మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే

**- కొప్పుల, దాసరి**

**టీ మీడియా, జనవరి 26, పెద్దపల్లి :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలోని శ్రీ మల్లిఖార్జున స్వామి వారిని శుక్రవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఈ.ఓ ఆలయ ఛైర్మెన్ మరియు డైరెక్టర్లు వారిఇరువురికి స్వామి ప్రతిమను బహూకరించి ప్రసాదాన్ని అందించారు. అనంతరం ఎల్లమ్మ తల్లీ, శివాలయం, రామాలయం లను సందర్శించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లు, జడ్పీటీసీ, ఓదెల సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ నాయకులు, మండల సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, గ్రామ శాఖ అధ్యక్షులు, ఉప సర్పంచ్ లు, రైతు సమితి మండల, గ్రామ కో ఆర్డినేటర్ లు, ఆలయ సిబ్బంది ,బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయి

**- మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్**

**టీ మీడియా, జనవరి 26, పెద్దపల్లి :** క్రీడలు మానసికంగా, శారీరిక ఉల్లాసానికి మరియు ఫిట్నెస్ గా ఉండడానికి ఎంతగానో దోహదపడతాయని సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ అన్నారు. శుక్రవారం ఉదయం కాలేజీ గ్రౌండ్ నందు మున్సిపల్ స్టాఫ్ కి మరియు సానిటేషన్ స్టాఫ్ కి ఏర్పాటుచేసిన క్రికెట్ మ్యాచ్ ను మున్సిపల్ కమిషనర్ తొలిత టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాటింగ్ మరియు బౌలింగ్ తో ఆకట్టుకున్నారు. ఎంతో ఉల్లాసంగా జరిగిన రెండు మ్యాచ్ లలో ఒకటి ఆఫీస్ స్టాఫ్ రెండవది సానిటేషన్ స్టాప్ గెలిచి సమఉజ్జీలుగా నిలిచారు. ఈ సందర్భంగా గెలిచిన ఇరు టీములను మున్సిపల్ కమిషనర్ అభినందించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో కమిషనర్ తో పాటు మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్, రెండు జట్ల కెప్టెన్స్ క్రాంతి కుమార్, శ్రావణ్ కుమార్, జట్టు సభ్యులు పాల్గొన్నారు.